నవతెలంగాణ
మనుగు తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
గురువారం | అక్టోబర్12, 2023 | www.navatelangana.com

## 'ముదిరాజులకు టిక్కెట్ ఇవ్వకుంటే అన్ని పార్టీలను ఓడిస్తాం'

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

మునుగోడు టిక్కెట్టు ముదిరాజులకు ఇవ్వకుంటే అన్ని పార్టీలను ఓడిస్తామని మునుగోడు బీఆర్ఎస్ నేత నారబోయిన రవి అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని చిన్న వెంకరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ముదిరాజుల ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ టికెట్టును ముదిరాజులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. గెలుపు ఓటములను నిర్ణయంచే శక్తి తమకు ఉందన్నారు. అలాగే ముదిరాజ్ సామాజిక వర్గం ఓట్లు మునుగొడులో ఎక్కువ ఉన్నాయి కావున ముదిరాజులకు టికెట్టు ఇవ్వాలన్నారు. ఈనెల 15న మునుగోడు నియోజకవర్గంలోని చండూరులో జరిగే ముదిరాజ్ ఆత్మగౌరవ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సభకు ప్రతి ముదిరాజ్ బిడ్డ తరలి రావాలని కోరారు.బీర్ఎస్ పార్టీ అధిష్టానం సమాలోచన చేసి ముదిరాజులకు టికెట్లు ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘ నాయకులు సోమా మల్లయ్యకేషబోయేనా శంకర్, కావాలి ఆంజనేయులు, తోకల వెంకన్న, బొల్లా వెంకట్, గంట సత్తి, మేపా అధ్యక్షులు కట్ల సైదులు ముదిరాజ్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

## 'గాదరి హాట్రిక్ విజయం ఖాయం'

**నవతెలంగాణ -తిరుమలగిరి**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో గాదర్ హ్యాట్రిక్ విజయం ఖాయమని తిరుమలగిరి మండల హోలీయ దాసరి సంఘం అధ్యక్షులు ,బీఆర్ఎస్ నాయకులు ఆనగందుల మల్లేష్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నా తుంగతుర్తిలో మాత్రం వార్ వన్ సైడే అన్నారు. 10 సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో మును పెన్నడు లేనివిధంగా సంక్షేమ పథకాల తీసుకొచ్చి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసి తిరుగులేని నేతగా ఎదిగారన్నారు. నియోజకవర్గంలో 60ఏండ్లలో ఎన్నడు చేయలేని అభివృద్ధిని తాను వచ్చిన తార్వాత నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిచేశారన్నారు. అభివృద్ధి చేస్తున్న గాదరి కిషోర్ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్ని ట్రిక్కులు చేసినా, ఎన్ని ఎత్తుగడలు వేసిన హ్యాట్రిక్ కొట్టేది బీఆర్ఎస్సే అని తుంగతుర్తి లో గాదరి కిషోరే అని అన్నారు.

# దళితులకు, వికలాంగులకు గృహలక్ష్మి రాదా.. ?

**నవతెలంగాణ-చింతపల్లి**

చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామ కార్యదర్శి లీలలు రోజురోజుకు ఒకటి బయటపడుతున్నప్పటికీ పై అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవరిస్తున్నారు. గతంలో వికలాంగురాలు దగ్గర డబ్బులు తీసుకొని ఆన్‌లైన్‌లో ఎక్కిస్తానని చెప్పి, ఎక్కించకుండా ఇబ్బంది పెడుతున్న కార్యదర్శి బాగోతం పరిష్కారం కాకుండానే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడు గూడు లేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకం కింద లబ్దిదారుల దగ్గర చేతివాటం తీసుకున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నప్పటికీ.. ఇక ఈ పంచాయతీ కార్యదర్శి పనితీరు మారదా అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా గ్రామంలో దాదాపు 60 మంది గృహలక్ష్మి కింద దరఖాస్తు చేసుకోగా 22 మందికి మాత్రమే గృహలక్ష్మి సెలెక్ట్ అయినట్లు ఎలా ప్రకటిస్తారని.. ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ కార్యదర్శి వంశీకి, ప్రజా ప్రతినిధులకు, ఎవరికీ ఇల్లు ఉంది, ఎవరికి నిజంగా ఇల్లు లేదు లేక పూరిగుడిసేనా.. మీద్య కప్పా, లేక పురాతనమైన ఇళ్లా అని ఎంక్వయిరీ చేసి లబ్దిదారులను గుర్తించాలని, కానీ అధికారులకు ప్రజాప్రతినిధులకు వికలాంగులు వారి కుటుంబాలు, దళితులు వారి కుటుంబాల స్థితిగతులు తెలియదా అని.. ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎవరిని అడగకుండా ఎంక్వయిరీ ఎలా చేస్తారని ప్రశ్నిస్తున్నారు. గ్రామపంచాయతీలో కూర్చొని, గ్రామ ప్రజా ప్రతినిధుల ఇండ్లలో కూర్చొని సెలక్షన్ చేస్తారా అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ వార్డు నెంబర్ల కుటుంబ సభ్యుల పేర్లు, వారికి అనుకూలంగా ఉన్నటి వారి పేర్లు గృహ లక్ష్మీలో రావటమేంటని... ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లబ్ధిదారుల నుండి చేతివాటం ఉంటుందని వారు ఆరోపిస్తున్నారు. కురుమేడు గ్రామానికి చెందిన ఏకుల శ్రీరాములు, యాచారపు వెంకటయ్య, జల్లా సత్తయ్య, పులికంటి యాదగిరి, కురుమేటి యాదమ్మ శ్రీను వీరి ఇండ్ల పరిస్థితి చూడకుండా, వీరి కుటుంబాలలో ఇద్దరు వికలాంగులు ఉన్నప్పటికీ.. వీరి ఇంటి పరిస్థితి ధమనీయంగా ఉన్నప్పటికీ వీరు గృహలక్ష్మికి అర్హులు కారా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు గమనించి, అర్హులైన వారిని గుర్తించి వీరి కుటుంబాలను ఆదుకోవాలని అధికారులను కోరుతున్నారు. అవినీతిపరుడైన గ్రామ కార్యదర్శిని తక్షణమే విదుల నుంచి తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి పంచాయతీ కార్యదర్శి ఉంటే లేని వాని నోట్లో మట్టి కొట్టి ఉన్నవానికి దోచిపెడతారని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలి



**ఏకుల శ్రీరాములు**

అర్హులైన వారికి గృహలక్ష్మి ఇవ్వకుండా ఇల్లు ఉన్న వారికి గృహలక్ష్మి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. అధికారులు ప్రజలకు వారధిగా నిలవాలని ప్రజలకు వచ్చే సంక్షేమ పథకాలను అందజేయాలి. కానీ ప్రజా ప్రతినిధులు చెప్పే ప్రలోభాలకు ఇలా లొంగిపోతారని, కావున అవినీతికి పాల్పడ్డ పంచాయతీ కార్యదర్శులు సస్పెండ్ చేయాలని కోరారు.

### మా ఊరు కొద్దు ఈ పంచాయతీ కార్యదర్శి



**కురుమేటి శ్రీను**

మాది నిరుపేద కుటుంబం. మా భార్య యాదమ్మ పేరున గృహ లక్ష్మీ అప్లికేషన్ చేశాను. కూలి పనిచేసుకుంటూ 120 గజాలు కొన్నాను. తప్పకుండా గృహలక్ష్మి వస్తదని చెప్పి, మళ్ళీ నాకు ఎప్పుడు కలుస్తావని అన్నాడు. మా అన్న చనిపోయిన తర్వాత మా వదిన సాలమ్మ ఇల్లు ఆన్‌లైన్ చేయమని ఎన్నోసార్లు మొనపెట్టినప్పటికీ నీ ఇల్లు ఆన్‌లైన్ చేయలేనని నాన ఇబ్బందులు పెట్టాడు. అయినా చేయలేదు.

### ఎలాంటి ప్రలోభాలకు తావివ్వలేదు

**పంచాయతీ కార్యదర్శి వంశీ**

గృహలక్ష్మి లబ్దిదారుల నుండి ఎలాంటి ప్రలోభాలకు తావివ్వలేదు. ఎవరి దగ్గర ఏమీ ఆశించకుండా పనిచేశాను. అన్ని ఉత్త ఆరోపణలు మాత్రమే.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**•మద్దతు ధరకే కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి**

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు ఐకేపీ, పీఏసీఎస్ మార్కెట్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండ శ్రీశైలం అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం మార్కెట్ కొనుగోలు కేంద్రాలలో రాసులు పోసుకుని రైతులు కాపల్లాగా రాత్రిళ్ళు అక్కడే నిద్రిస్తున్నారన్నారు. మార్కెట్ కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వలన మధ్య దళారులు, మిల్లర్లు, కమిషన్‌దారుల చేతిలో రైతులకు మద్దతు ధర లభించక దోపిడీకి గురవుతున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక వసతులు కల్పించే విధంగా, గోనేసంచులు, రవాణకు లారీల కొరత లేకుండా, కొనుగోలు కేంద్రాల్లో అదనపు తూకము లేకుండా, కాంటా వేసిన వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# పట్టుదలతో పరీక్షల్లో విజయం సాధించవచ్చు

**•కలెక్టర్ కర్ణన్**

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**



సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో విజయం సాధించాలంటే కృషి, పట్టుదలతో కష్టపడి చదివి ఎవరైనా విజయం సాధించవచ్చని, కోచింగ్ తప్పనిసరి కాదని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. బుధవారం స్థానిక ఎన్జీ కళాశాలలో సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్ రచించిన యూపీఎస్సీ సివిల్స్ ఎక్జామ్ ఫైర్ మేక్స్ హిం ఐఎఎస్ పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ కర్ణన్ ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం చోల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ డిగ్రీ చదువుతూనే పోటీ పరీక్షలకై ప్రణాళికతో సంసిద్ధం కావాలని, తను రచించిన పుస్తకం యూపీఎస్సీ సివిల్స్ ఎగ్జామ్ ఫైర్ మేక్స్ హిం ఐఎఎస్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. యూపీఎస్సీ నిర్వహించే పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికతో సన్నద్ధం కావాలని, లక్ష్యాలు ఉన్నతంగా ఉన్నప్పుడే ఆ రంగంలో రాణించగలరన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ మునీర్, డాక్టర్ కృష్ణ కౌండిన్య, డాక్టర్. యాదగిరి, యాదగిరిరెడ్డి, దీపిక, శ్రీధర్, దుర్గాప్రసాద్, భాగ్యలక్ష్మి, మల్లేశం, విద్యార్థులు పాల్గొన్నారు.

### మీడియా సెంటర్, కంట్రోల్ రూంను ప్రారంభించిన కలెక్టర్

### ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో భారత ఎన్నికల సంఘం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యుల్ ప్రకటించిన సందర్భంగా బుధవారం మీడియా సెంటర్‌ను, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ.కర్ణన్ ప్రారంభించారు. మీడియా సెంటర్ ద్వారా ఎన్నికల సమాచారం మీడియాకు చేర వేయడానికి మీడియా సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మీడియా కవరేజ్‌లో భాగంగా సంబంధిత అధికారులు మీడియా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని రోజువారి సమాచారాన్ని అందజేస్తారని పేర్కొన్నారు. ఎన్నికల సంబంధిత ప్రకటనలు, ప్రచారాలపై మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ గట్టి నిఘా పెట్టాలన్నారు. ప్రకటన ప్రచారానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో ఖర్చు విషయం పై రేట్ కార్డ్‌ను పొంది ఆ ప్రకారం ఎప్పటి కప్పుడు సంబంధిత పార్టీ, అభ్యర్థుల ఖర్చులో పొందు పరిచే విధంగా వ్యయ పరిశీలకునికి సమర్పించాలన్నారు. ఎన్నికల విధులు అత్యంత కీలకమయినవి, సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల జిల్లా కంట్రోల్ రూంను కలెక్టర్ ప్రారంభించారు. ఎన్నికల సంబంధించి టోల్ ఫ్రీ నంబర్ 1950, కాల్ సెంటర్ 1800 425 1442 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ, పిర్యాదులుకు సంబంధించి ఈ కాల్ సెంటర్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా పౌర సంబంధాల అధికారి పీ.శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్ ఆఫీసర్ గణపతి, కలెక్టరేట్ ఏఓ మోతీలాల్, తదితరులు పాల్గొన్నారు.



## డ్రెయినేజీ పనుల పరిశీలన

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**

చిట్యాల మున్సిపాలిటీలోని 12వ వార్డ్‌లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను బుధవారం చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ పనులలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరేళ్ల లింగస్వామి, స్థానిక కౌన్సిలర్ రేముడల లింగస్వామి, సింగల్ విండో వైస్ చైర్మెన్ మెండే సైదులు, సాగర్ల గోవర్ధన్, జిట్టా చంద్రకాంత్, జడల చిన్న మల్లయ్య, ఆవుల ఆనంద్, జగన్, నవీన్, నటరాజు, శంకర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

**నవతెలంగాణ-చండూరు**

నేడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో యాకూబ్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ పల్లె కళ్యాణీ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

## రాములుకు నివాళులు

**నవతెలంగాణ-పెద్దవూర**

మండలంలోని పోతునూరు గ్రామంలో మాజీ సర్పంచ్ గునెమోని జంగయ్య యాదవ్ తండ్రి గునేమోని రాములు గురువారం అనారోగ్యంతో మరణించారు. ఆయన మృత దేహానికి మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుముల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రమావత్ శంకర్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కోట నాగిరెడ్డి, గునెమోని వెంకటేశ్వర్లు, గునెమోని శ్రీనివాస్, రేపాకుల సాయి కుమార్, బొడ్డు ఎల్లయ్య, మేడారం యాదగిరి పాల్గొన్నారు.

## సీసీహెచ్ 369 రకంతో అధిక దిగుబడి

**నవతెలంగాణ-మునుగోడు**

సీసీహెచ్ 369 అధిక దిగుబడి వస్తుందని టీబీఎం రమేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉకొండి గ్రామంలో సీసీహెచ్ 369 పత్తి విత్తన రకాన్ని సాగుచేసిన జాల అంజయ్య రైతు పత్తి చేను చుట్టుపక్కల గ్రామాల 300 మందికిపైగా రైతులు సందర్శించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సీసీహెచ్ 369 పత్తి విత్తన రకం ఒక్కోక్క చెట్టుకు 80 కి పైగా పత్తి కాయలు ఉండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారన్నారు. అధిక దిగుబడి వస్తున్న ఇలాంటి విత్తనాలపై రైతులు పత్తి సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. ఆయన వెంట మునుగోడు మండల డిస్టిబూటర్ యుగేందర్, కంపెనీ పిఎఫ్ఓ నాగార్జున, దోసపాటి రాజు, నాతి ప్రశాంత్, వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీలో పట్టుబడ్డ నగదు

**నవతెలంగాణ-చింతపల్లి**

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారిపై బుధవారం చింతపల్లి మండలం పోలీసులు స్థానిక ఎస్ఐ డీ.సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలను నిలిపి ముమ్మర తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలానికి చెందిన ఓ వ్యక్తి షిఫ్ట్ కార్‌లో రూ. 1.34 లక్షలను తీసుకొని వెళుతుండగా సీజ్ చేశారు. ఎన్నికల కోడ్ నిబంధనల పథకం 50వేల రూపాయల వరకు మాత్రమే తీసుకు వెళ్లాల్సి ఉండగా అంతకుమించి ఉండడంతో ఆ నగదు డబ్బులు సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ నగదును సంబంధిత ఎన్నికల అధికారులకు అప్పజెప్పనున్నట్లు ఎస్సై సతీష్ రెడ్డి పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి బట్టల పంపిణీ

**నవతెలంగాణ-త్రిపురారం**

త్రిపురారం గ్రామ పంచాయతీ సిబ్బందికి దసర పండుగ సందర్భంగా నూతన దుస్తులను సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేంద్రకుమార్, ఉప సర్పంచ్ పోతనబోయిన శ్రీనివాస్, వార్డు నెంబర్లు చిలుముల శ్రీను, చింతకాయల యాదయ్య, అనుముల సునిత, సుమలత, జ్యోతి, చంద్రమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.



## రామ్మూర్తి ఆశయాలను కొనసాగిస్తాం

**ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే నోముల భగత్**

**నవతెలంగాణ-నిడమనూరు**

మాజీ ఎమ్మెల్యే గుండెబోయిన రాంమూర్తి యాదవ్ ఆశయాలను కొనసాగిస్తామని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుదవారం మండల పరిధిలోని వెంపాడ్ వద్ద రాంమూర్తి యాదవ్ నాల్గొవ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా నియోజక వర్గంలో అన్నీ వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తిగా రాంమూర్తి యాదవ్ నిలిచి పోయారన్నారు. అనంతరం ఎమ్మెల్సీ సభ్యులూ ఎంసీ. కోటిరెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మెన్ ఇరీగి పెద్దులు, ట్రై కార్ చైర్మెన్ ఇస్లావత్ రాం చద్రయ్య నాయక్, అప్కాంబ్ మాజీ చైర్మెన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, కడారి అంజయ్యాయాదవ్, మాజీ ఎంపీపీ చేకూరి హనుమంతరావు, కట్టెబోయిన గురువయ్యాయాదవ్, కట్టెబోయిన అనీల్‌కుమార్, తాటి సత్యాపాల్, పోలే డేవిడ్, రవి, రాంమూర్తి యాదవ్ , కుటుంబ సభ్యులు గుండెబోయిన కోటేష్‌యాదవ్, నగేష్‌యాదవ్, నల్లబోతూ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్**

**నవతెలంగాణ-నకిరేకల్**



ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ హెచ్చరించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని ఆర్వో కార్యాలయంలో అధికారులు వివిధ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు చేపడితే చర్యలు తీసుకుంటామన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎంసీసీ, ఎస్ఎస్‌టీ కమిటీలు నిరంతరం పర్యవేక్షిస్తుంటాయని తెలిపారు. రూ. 50 వేలకు మించి నగదు తీసుకెళ్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం, ఇతర వస్తువులు పంపిణీ చేస్తే 1950 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. నియోజకవర్గంలోని 305 పోలింగ్ స్టేషన్‌లో నిరంతరం పోలీస్ నిఘా నీడలో పర్యవేక్షణ ఉంటుందన్నారు.

## అంతర్జాతీయ బాలికా దినోత్సవం

**నవతెలంగాణ-అడవిదేవులపల్లి**

అడవిదేవులపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఆడపిల్లలను ఎదగనిద్దాం చదవనిద్దాం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించి కిషోర బాలికలు కు బెలూన్లు ఇచ్చి ఆడపిల్ల పుట్టడం గొప్ప వరం ఆడపిల్లలు ఇంటికి మహాలక్ష్మి లాంటి వారని తెలియచేశారు. అనంతరం అంగన్వాడీ టీచర్ రమాదేవి మాట్లాడారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే 1098 100 181 కు కాల్ చేసి విషయాన్ని తెలియచేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ నారాయణమ్మ, శోభ, రమాదేవి, మనెమ్మ రేణుక, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మర్రిగూడ మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్, కస్తూర్బా బాలికల పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూలన, లైంగిక వేధింపులు,లైంగిక దోపిడి,నేటి సమాజంలో జరిగే భృన హత్యలు,ర్యాగింగ్ చట్టం, చట్టపరమైన సలహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల లీగల్ వాలెంటరీలు పగడాల లింగయ్య, కొలుగూరి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## పలువురు మృతికి సంతాపం

**నవతెలంగాణ-నకిరేకల్**

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు చెందిన కొండ కలమ్మ, నాలుగో వార్డుకు చెందిన సోమనబోయిన బాయమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఇరు మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## సమ్మె తాత్కాలిక వాయిదా

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ చేస్తున్న నిరవధిక సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ తెలిపారు. బుధవారం నల్లగొండ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో సహాయ సంచాలకులు రంగాచారికి సమ్మె విరమణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు అదనంగా పెంచిన రూ.2000 వేతనాలు చెల్లింపుకు బడ్జెట్ విడుదల చేయాలని, మొత్తం సరిపడా బడ్జెట్‌ను కేటాయించాలని లేదా క్రొత్త మెనూను సవరించాలని, ముఖ్యమంత్రి అల్పాహారం పనికి అదనం వేతనం ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. సెప్టెంబర్ 28 నుండి నిరవధక సమ్మె చేసినట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఈ నెల 9 న సీఐటీయూ ప్రతినిధి బృందం కలిసి చర్చించారన్నారు. ఈ సందర్భంగా వారు స్పందిస్తూ మీ సమస్యలు తమ దృష్టిలో ఉన్నాయని, తప్పకుండా సమస్యలను పరిష్కరిస్తామని, ఇప్పటికే పెండింగ్ బిల్లులు, గౌరవ వేతనం, బడ్జెట్ విడుదల చేశామని తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ సమ్మె తాత్కాలిక విరమణ తప్ప సమస్యలు పరిష్కారం కాకపోతే తిరిగి మళ్ళీ ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం పై పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, జిల్లా నాయకులు దొడ్డి అండాలు, ఏకుల మహేశ్వరి, దండ పుష్పలత, వేముల ఇందిర, బొజ్జ అలివేలు, పందుల ముత్యాలి తదితరులు పాల్గొన్నారు.

## 'అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ'

**నవతెలంగాణ-మర్రిగూడ**

ఎంతోమంది అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని మునుగోడు ఉత్సవాల కమిటీ చైర్మెన్ మల్గా యాదయ్య, ఇన్‌చార్జి, ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు జిల్లా వెంకటేష్ మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శాలివాహన జూనియర్ కళాశాలలో మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో"ఎటుపాయే విద్యార్థి ఉద్యమ త్యాగాలు" అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కొట్లాడి సాధించి తెచ్చుకున్న తెలంగాణలో విద్యార్థి ఉద్యమ కారుల వాటా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాలు, విద్యార్థులు, జర్నలిస్టులు, ఉద్యోగులు, మేధావులు, కుల సంఘాలు, ప్రజాసంఘాల నాయకులు ఈ అంశంపై ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల కమిటీ అధ్యక్షులు నారపాక అంజి, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్రయాదవ్, అమరవీరుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం, పగిళ్ల సత్యనారాయణ, అంబాల రవి, నాగిళ్ల మారయ్య, డిఎస్పి, బీఎస్పీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 'ఎన్నికలకు సంసిద్ధులు కావాలి'

**నవతెలంగాణ-మాడుగులపల్లి**




నవంబర్ 30 న నిర్వహించే ఎన్నికల కోసం సంసిద్ధులు కావాలని తిప్పర్తి, మాడుగులపల్లి మండలం ముఖ్య కార్యకర్తలకు బీఆర్ఎస్ అసమ్మతి నేత పిల్లి రామరాజు యాదవ్ దిశా నిర్దేశం చేశారు. బుధవారం తిప్పర్తి, మాడుగులపల్లి మండల కేంద్రంలోని ఒక ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో తిప్పర్తి, మాడుగులపల్లి మండలానికి సంబంధించిన వివిధ బూతులకు సంబంధించిన 2000 మంది ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ అసమ్మతి నేతలైన సర్పంచులు, ఉపసర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామరాజు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నేతలు తనను అనేక రకాలుగా హేళన చేస్తున్నారని వారికి ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు. 70 ఏళ్లుగా నల్లగొండ నియోజక వర్గాన్ని ఒకే సామాజిక వర్గం తమ గుప్పిట్లో పెట్టుకుందని, నూతన సామాజిక మార్పుకు శ్రీకారం చుట్టాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అధికార పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యే ఆగడాలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి, మాడుగులపల్లి మండలాలకు సంబంధించిన వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు వివిధ గ్రామాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తా

**ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**నవతెలంగాణ-నకిరేకల్**

ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సొసైటీ భవన నిర్మాణానికి కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్డింగ్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**సమస్యల పరిష్కారానికి కృషి**

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు చెందిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం 20వ వార్డు చెందిన పలువురు మహిళలు ఎమ్మెల్యేను కలిసి తమ వార్డులో నెలకొని ఉన్న సమస్యలను విన్నవించారు. ఆయన వెంట జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, పట్టణ అధ్యక్షుడు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి తదితరులు ఉన్నారు.

## 'బీసీ కుల గణన చేపట్టాలి'

**నవతెలంగాణ-చండూరు**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దగ్గర ఉన్న సమగ్ర కుటుంబ సర్వే లెక్కలను బయటపెట్టాలని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్‌గౌడ్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా బీహార్ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోని 70 కోట్ల మంది బీసీలను చేసిన కులగణన దేశానికే ఆదర్శంగా నిలిచిందని, బిహార్ రాష్ట్ర ప్రభుత్వాన్నీ అనుసరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడ తక్షణమే కులగణన చేపాట్టాలని వీరమల్ల కార్తీక్‌గౌడ్ డిమాండ్ చేశారు. మొదటిసారి కులగణన చేపట్టిన బిహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఉపముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌ల ఆధ్వర్యంలో మొదటిసారిగా 13 కోట్ల జనాబా ఉన్న బీహార్ రాష్ట్రంలో మొదటిసారిగా కుల ఆధారిత జనగణను నిర్వహించి అధికారికంగా వెల్లడించారన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నైనా చూసి భారత ప్రధాని నరేంద్ర మోడీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, బీసీల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న రేపటి అసెంబ్లీ ఎన్నికల్లో బీసీల ఓట్లు కావాలనుకున్న తక్షణమే బీసీ కుల ఆధారిత జనగణను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం చండూరు మండల అధ్యక్షులు మామిడి రాజుగౌడ్, బీసీ విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బండిగారి శ్రీధర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీయూలో బతుకమ్మ సంబరాలు

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**



జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం ఎంజీయూలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విశ్వ విద్యాలయంలోని అన్ని యూనిట్లు, అన్ని శాఖల నుండి పూలతో అందంగా బతుకమ్మలను అలంకరించి, ఆటపాటలతో ప్రాంగణం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. సంబరాలను ప్రారంభిస్తూ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు, అస్తిత్వానికి బతుకమ్మ ప్రతీక అన్నారు. యాధృచ్చికంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం రోజు జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి మధు మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ వారసత్వ సంపద అని, పర్యావరణం, సామాజిక హితం, సమ్మిళితత్వం మేళవింపు బతుకమ్మ అన్నారు. అనంతరం బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓలు ప్రశాంతి, మశ్చీందర్ రామచంద్రుడు, ఒగ్గు సైదులు, ఆనంద్, రామకృష్ణ, అనిత, లక్ష్మీ ప్రభ, ప్రవళిక, ఇతర అధ్యాపకులు బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## డైరీలు పంపిణీ

నవతెలంగాణ -హుజూర్‌నగర్



పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారి తండు సైదా రత్నం బహుకరించిన రూ.16 వేల విలువైన డైరీలను ఎంఈఓ సైదా నాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సి సీడీపీఓ విజయలక్ష్మి , ప్రధానోపాధ్యాయురాలు జయ వాణి , ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్ శ్రీనివాస్ ప్రసాద్ దీనారాణి శైలజ శ్రీదేవి శేషగిరి అన్వేష్ వసంతరావు విజయలక్ష్మి అశోక్ జానీ వేగం జనార్దన్ రెడ్డి రవీందర్ రెడ్డి శేఖర్ మున్ని బేగం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సందీప్‌కు సన్మానం

నవతెలంగాణ- చివ్వేంల



మండలంలోని పాండ్యా నాయక్ తండాలోని పల్లె దావఖానాలో పనిచేస్తున్న డాక్టర్ సందీప్ ఉన్నత విద్య కోసం పాండిచ్చేరిలో పీజీ సీటు వచ్చిన కారణంగా బుధవారం పల్లె దావఖన ఉద్యోగంకు రాజీనామా చేసి వెళ్తున్న సందర్భంగా తండాలోని ఆశ వర్కర్లు , స్థానిక ప్రజలు పూలమాలలో బొకేలతో సన్మానం చేసి వీడ్కోలు పలకడం పలికారు. పాండ్య నాయక్ తండా సర్పంచ్ బిక్షం నాయక్ మాట్లాడుతూ పాండిచ్చేరిలో ఉన్నత వైద్య విద్యను అభ్యసించి మరల పేద ప్రజలకు సేవ చేయడానికి తిరిగి రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి, పంచాయతీ కార్యదర్శి సైదులు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరా పర్యవేక్షణ రద్దు చేయాలి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు

నవతెలంగాణ-మునగాల

ఉపాధి హామీ పని ప్రదేశంలో డ్రోన్ కెమె రాల పర్యవేక్షణ రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు మేరకు బుధవారం ఎంపీడీఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీలో క్షేత్రస్థాయిలో పనిచే స్తున్న కూలీల పనుల పర్యవేక్షణ డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షించాలని. దాని ఆధారంగానే వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించడం కూలీలకు తీరని అన్యాయం జరుగుతుందని చె ప్పారు. ఇప్పటికే మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో నిధులను కు దించి మెటీరియల్ కాంపొండ్‌ను పెంచిందని గుర్తుచేశారు. ఫలితంగా కూలీ లకు పని లేక వలసలు పోతున్నారని కనీస వేతనం రావడంలేదని లేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం కూలీలందరూ ఉద్య మించాలని పిలుపు నిచ్చారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరే రామకృష్ణారెడ్డి, మండల నాయకులు కిన్నెర వెంకన్న, ఇటికాల వెంకయ్య లంజపల్లి వెంక య్య పాల్గొన్నారు.



# మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డిలను కలిసిన రాష్ట్ర ఉద్యమ గాయకులు

నవతెలంగాణ -తిరుమలగిరి



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకులు మద్దెల సందీప్, మానుకోట ప్రసాద్.వారితో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య కలిశారు.. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున ఉమ్మడి నల్లగొండ జిల్లా వేదికలపై ప్రజలను ఉత్తేజపరుస్తూ ఎమ్మెల్యేల గెలుపు కృషి చేస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయనున్న పార్టీ వేదికలపై పాల్గొనాలని కేటీఆర్ కోరారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకులు మద్దెల సందీప్, మానుకోట ప్రసాద్ ను ప్రగతి భవన్ పిలిపించుకొని వచ్చే ఎన్నికల్లో మరింత ఉత్తేజంతో పార్టీ విధానాలను, ప్రతిపక్షాల చెడు ప్రచారాలను పాటలతో ప్రజల్లో చైతన్యం వచ్చే విధంగా ముందుకు సాగాలని కేటీఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ స్టేట్ కమిషన్ మెంబర్, జిల్లా శంకర్, టిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు పగడాల సతీష్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరడం అవాస్తవం

నవతెలంగాణ-మునగాల



మండలం లోని నేలమర్రి గ్రామంలో సీపీఐ(ఎం) కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్టుగా ఓ పత్రికలో వచ్చిన వార్తలో ఏ మాత్రం నిజం లేదని ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం తెలిపారు. బుధవారం గ్రామంలో నిర్వహించిన శాఖ సమావేశం లో తప్పుడు వార్తను ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్‌లో చేరిన వారికి తమ పార్టీ తో ఏ మాత్రం సంబంధం లేదని చెప్పారు. కేంద్రంలో బీజేపీని ఓడించడానికి వామపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీలతో కలసి ఇండియా కూటమిని ఏర్పాటుచేసి పనిచేస్తున్న తరుణంలో ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేయటం విడ్డూరంగా వుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని గద్దె దింపేందుకు జరుగుతున్న రాజకీయ సమీకరణలో నేలమర్రి కాంగ్రెస్ పార్టీ వారు ఇలాంటి ప్రకటనలు చేయటం సరైంది కాదన్నారు.అవాస్తవ ప్రకటనలు మానుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు బట్టుపల్లి ఉపేం దర్, మామిడి గోపయ్య, పార్టీ గ్రామ శా ఖ కార్యదర్శి జలగం జీడయ్య, కొంపెల్లి కోటయ్య, బచ్చలకూర సుధాకర్, పార్టీ నాయకులు బట్టిపల్లి సుందరయ్య, రా మాంజనేయులు, వెంకటేశ్వర్లు, గోవర్ధ న్, గురవయ్యసికిందర్, మల్సూర్, వెం కన్న, పాల్గొన్నారు

# ఆశాలపై పని భారం తగ్గించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- సూర్యాపేటకలెక్టరేట్



ఆశాలు చేయాల్సిన పనులు కంటే ఇతర పనులు చేయించి వారిని పని ఒత్తిడికి గురి చేయడం తగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయ సూపరెండెంట్ ఏ శ్రీనివాస్ కు వివిధ సమస్యలతో కూడిన విన్నతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ ట్రైనింగ్ లు,సర్వేలు, ఎం డిడి పోగ్రామ్స్, లెప్రసీ ట్రైనింగ్ ,హెచ్ బివైసి ట్రైనింగ్, టీబీ, డి ఇ సి, ఎస్ సి డి, ఫామ్స్ సంబంధించిన పారితోషకం ఇంతవరకు ఇవ్వకపోతే ఎలా అని అన్నారు. వారికి ఇచ్చే పారితోషకం నెలల తరబడి పెండింగ్ పెట్టి అదనంగా చేసిన ఇతర పనులకు రావాల్సిన డబ్బులు కూడా టైమ్‌కి ఇవ్వడం లేదన్నారు.ప్రతి సర్వే కు కావలసిన పెన్నులు, పేపర్ లు ఇవ్వక పోవడం వల్ల ఆశాలే అప్పులు చేసి తిప్పలు పడుతున్నారన్నారు. అలాగే ప్రభుత్వ వైద్యశాల కు గర్భిణీ వెంట వెళ్లిన ఆశాలకు విశ్రాంతి రూంలు ఏర్పాటు చేయాలని, జాబ్ చాట్ ఇవ్వాలని, అధికారుల వేధింపులు ఆపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాల సంఘం జిల్లా అధ్యక్షురాలు నకరేకంటి కవిత, చివేముల మండల కన్వీనర్ హుస్సేనీ ,సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిదే విజయం

నవతెలంగాణ-తిరుమలగిరి

త్వరలో జరిగే తుంగతుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ఆ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేశ్ అన్నారు.



బుధవారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో పటిష్టంగా ఉందని తెలిపారు. పార్టీ టికెట్ ఎవరికి వచ్చినా భారీ మెజార్టీతో విజయం సాధిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ వచ్చిన తర్వాత ప్రజలకు న్యాయం జరగలేదన్నారు. తెలంగాణ వస్తే దళిత ముఖ్యమంత్రి పదవి, మూడు ఎకరాల భూమి ఇస్తానని చెప్పి ఏ ఒక్క దళితునికి కూడా న్యాయం జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల కార్య నిర్వహణ అధ్యక్షులు ధరావత్ జుమ్మిలాల్, కౌన్సిలర్ భాస్కర్, మండల కాంగ్రెస్ నాయకులు రామోజీ, ప్రేమ్ ప్రసాద్, రంజిత్, గణేశ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు యశ్వంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-కోదాదరూరల్



సమస్యల పరిష్కారం కోసమే సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధికారులు ప్రజాప్రతినిధులు గైర్హాజరు కావడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేయాలని, గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న పనులను వెంటనేపూర్తి చేయాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులు ఎక్కడా అలసత్వం వహించరాదని అన్నారు. కూచిపూడి ఎంపీటీసీ శంకర శెట్టి కోటేశ్వరరావు మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయానికి సంబంధించిన తారకరామా కాంప్లెక్స్ దుకాణాల, డబ్బా కోట్ల ద్వారా వచ్చే అద్దెలను మండల అభివృద్ధికి ఉపయోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లెల రాణి, ఎంపీడీఓ విజయ శ్రీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

నవతెలంగాణ- నాగారం

ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు ఎస్సై సైదులు గౌడ్ తెలిపారు. బుధవారం నాగారం మండల కేంద్రంలో సూర్యాపేట్ నుండి జనగాం వెళ్లే ప్రధాన రహదారిపై వచ్చే పోయే వాహనాలను వచ్చే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా తనిఖీ చేసి అక్రమంగా అవలా డబ్బును తరలించకుండా అడ్డుకున్నట్లు పేర్కొన్నారు అక్రమంగా ఎవరైనా తరలించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తనిఖీ చేసిన వారిలో కానిస్టేబుల్ లింగయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గాదరి కిషోర్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ - తిరుమలగిరి



తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి డా.గాదరి కిశోర్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని సూర్యాపేట జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కందుకూరి లక్ష్మయ్య కోరారు. ఎమ్మెల్యేను బుధవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. విష ప్రచారాన్ని సోషల్ మీడియా ద్వారా తిప్పికొడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్, మన ఎమ్మెల్యే కిశోరన్న చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకు వెళ్ళడానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్క గులాబీ సైనికుడు ప్రత్యేక్షంగా ప్రచారంలో పాల్గొని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

- ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి

నవతెలంగాణ- కోదాదరూరల్



సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆ పార్టీ మండల కార్యాలయంలో మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కి చెందిన 30 కుటుంబాలు ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎంపీపీ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అధినేత సీఎం కేసీఆర్ పాలనా దక్షత, అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారీగా బీఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారన్నారు. నాయకత్వ లేమితో ప్రతిపక్షాలు అయోమయ స్థితిలో ఉన్నాయన్నారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నాయకత్వం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాముల మస్తాన్,మండల యూత్ అధ్యక్షుడు అన్నెం వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ అన్నెం బుచ్చమ్మ వెంకట్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు అన్నెం పెద్ద అంజిరెడ్డి,మాజీ సర్పంచ్ బెల్లంకొండ బ్రహ్మం, గ్రామశాఖ అధ్యక్షులు అన్నెం అంజి రెడ్డి, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణంలో నారాయణ సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ -కోదాదరూరల్



ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణంలో నారాయణ సేవలు చిరస్మరణీయం అని జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ,జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ డివిజన్ కార్యాలయంలో ఆ సంఘం ఉద్యమ నిర్మాత, ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షులు స్వర్గీయ నాగటి నారాయణ ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నారాయణ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నారాయణ సంఘం బలోపేతానికి చేసిన కృషిని స్మరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టిపి జనార్దన్, జెవివి రాష్ట్ర నాయకులు చందా శీను, జిల్లా అకాడమిక్ కమిటీ సభ్యులు హర్షవర్ధన్, మేళ్లచెరువు ఎమ్ఎన్ఓ సీనియర్ నాయకులు ఉపేందర్, మండల కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిచ్చయ్య, మండవ ఉపేందర్, శ్రీనివాస్, బచ్చయ్య ఆంజనేయులు, బాబు, సీనియర్ నాయకులు అక్షపతి, సుధాకర్, భాస్కర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ -హుజూర్‌నగర్‌రూరల్

మండల పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ చీకూరి సోమయ్య, మాజీ దేవాలయ చైర్మన్ చీకూరి రామయ్య, వార్డు సభ్యులు చిలుకూరి పెద్ద లింగయ్య, గోవిందరావు, చిలుకూరి శ్రీనివాసరావు, సింగిల్ విండో డైరెక్టర్ సైదులు, బీఆర్ఎస్ యూత్ నాయకులు గోపినాథ్, చీకూరి శ్రీకాంత్, మహేందర్, రాంబాబు, వస్తం రాంబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో మ్యానిఫెస్టో ప్రకటించిన విధంగా ఆరు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ శాసనాల నాగసైదులు, ఐఎన్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి, పీఏసీయస్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మిల్లేట్ ప్రొసెసింగ్ యూనిట్‌ను సందర్శించిన యువతులు, మహిళా రైతులు

నవతెలంగాణ -గరిడేపల్లి



మండల పరిధిలోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ వారి ఆర్థిక సహాయంతో షెడ్యూల్డ్ కులాల ఉపప్రణాళికలో భాగంగా చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై మహిళలకు నిర్వహిస్తున్న ఆరు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు బేకరి ఉత్పత్తుల తయారీ విధానం పై హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ, మిల్లెట్ ప్రొసెసింగ్ యూనిట్‌ను సందర్శించిన యువతులు, మహిళలకు అవగాహన ప్రదీప్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మహిళలకు తయారు చేసిన బేకరి ఉత్పత్తులను పరిశీలించి ప్రతి ఒక్కరూ చిరు ధాన్యాలతో బేకరి ఉత్పత్తులు భాగం అయినందున చిరుధాన్యాలతో వివిధ వంటకాలు చేసుకొని తినటం ద్వారా మంచి పోషకాహారం లభిస్తుందని తెలిపారు. బెకరి ప్రొడక్ట్స్ అయిన కేక్ బిస్కెట్స్‌లను తయారు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో కేవికె గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్ సుగంధి, 25 మంది యువతులు పాల్గొన్నారు.



## క్లినిక్‌లో చోరీ

నవతెలంగాణ - మద్దిరాల

మండలకేంద్రంలో ఓ క్లినిక్‌లో చోరీ దొంగతనం జరిగిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. .బాధిత వ్యక్తి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన ఉబ్బని వెంకట నారాయణ మండల కేంద్రంలో ప్రైవేట్ క్లినిక్ నడుపుతున్నాడు. ఇంటి నిర్మాణం కోసం క్లినిక్‌లో 98 వేల రూపాయలను దాచుకొని తన సొంత గ్రామానికి మంగళవారం రాత్రి వెళ్లాడు. ఉదయం వచ్చి చూసేసరికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తి క్లీనిక్ షేటర్‌ను ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించి డబ్బులను ఎత్తుకెళ్లారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



## ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ -హుజూర్‌నగర్‌రూరల్

ఉపాధిహామీ చట్టాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు పోసనబోయిన హుస్సేన్ విమర్శించారు. ఆ సంఘం హుజూర్‌నగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల ఎంపీడీవో శాంతారాణికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధిపనిని తీసివేయాలని అనేక చర్యలను చేపట్టిందన్నారు. వికలాంగులకు, వితంతువులు, ఎస్సీ, ఎస్టీ తరగతులకు ప్రత్యేక పనులు పెట్టాలని చట్టం సూచించిన డైరెక్షన్‌ణి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తంగేళ్ల గోపరాజు, మత్స్యశాఖ కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలం శ్రీను, సిద్దిల వెంకటయ్య పాల్గొన్నారు.



## బీఎస్పీ ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు గా చాంద్ పాషా

నవతెలంగాణ-సూర్యాపేట

బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు గా చాంద్ పాషా ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ నియామక పత్రం పంపారు. బుధవారం స్థానిక విద్యానగర్ లో గల పార్టీ కార్యాలయంలో చాంద్ పాషా ను నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో చాంద్ పాషా మాట్లాడుతూ జిల్లాలో ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా జిల్లాలో బీఎస్పీ బలోపేతం కోసం పాటు పడుతానని పేర్కొన్నారు. ఇదిగాక సూర్యాపేట అసెంబ్లీ స్థానం నుండి బీఎస్పీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న డీసీఎంఎస్ చైర్మెన్ వట్టే జానయ్య యాదవ్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో బి.ఆర్.యస్ ఓటమి చెందడం ఖాయమని తెలిపారు. తనపై గురుతర బాధ్యత పెట్టిన ఆర్.యస్ ప్రవీణ్ కుమార్ తో పాటు వట్టే జానయ్య యాదవ్ ,రేణుక, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సాంబశివ గౌడ్, జిల్లా అధ్యక్షులు కొండ భీమయ్యగౌడ్, జిల్లా ఇన్చార్జ్ చడపంగు రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్, నియోజకవర్గ నాయకులు వెంకన్న, స్టాలిన్ అంబెద్కర్, నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ శోభ బాయ్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | అక్టోబర్ 12, 2023 | www.navatelangana.com



## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ-భువనగిరి

గోలీ పింగల్ రెడ్డి (గ్రూప్స్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ స్థానిక ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాల లో బుధవారం ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా జీపీఆర్ గ్రూప్ ఫౌండర్ మరియు అధినేత గోలీ పింగల్ రెడ్డి మాట్లాడుతు క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఈ మ్యాచ్ గెలవాలి అని తెలిపారు. ఈ టోర్నమెంట్ సభ్యులు వెంకట్ రెడ్డి, చేతన్ గంగా. సతీష్. కేతన్ శ్రీధర్ వంశీ నవీన్ సందీప్ బాలరాజ్. గణేష్. దినేష్. రఘు వేరేందర్ సంపత్ హరీష్. పాల్గొన్నారు.

## అఖిలపక్ష నాయకుల అర్ధనగ్న ప్రదర్శన



నవతెలంగాణ-వలిగొండ రూరల్

ఇటీవలే మత్స్యాద్రి వేములకొండను అరూరు మండలం అనే పేరుతో గెజిట్ విడుదల చేసి వేములకొండ గ్రామ ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేశారని మత్స్యాద్రి వేములకొండ పేరుతోనే మండలానికి నామకరణం చేయాలంటూ బుధవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం సాక్షిగా అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది స్వార్థపూరితమైన రాజకీయాలు చేసి రాజకీయ స్వలాభం కొరకు మత్స్యాద్రి వేములకొండ మండలం కేంద్రం కాకుండా మత్స్యాద్రి వేములకొండ ఊరికి సంబంధం లేని స్థలంలో గుట్టల ప్రాంతంలో ప్రజలే లేని స్థలములో ప్రజలకు ఆమోదయోగ్యంగా లేకుండా కొంతమంది లబ్ధి కొరకే ఈ నిర్ణయం తీసుకున్నారని వాపోయారు. ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి మళ్ళీ మండల విషయంలో పునరాలోచన చేయాలని కోరారు.

# ఎన్నికల నిబంధనలు పటిష్టంగా అమలు



● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

జిల్లాలో ఎన్నికల నిబంధనలను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు టి వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈరోజు వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎం సి సి ననుసరించి జిల్లాలో పబ్లిక్ స్థలాలలో 3025 వాల్ పెయింటింగ్స్, 5440 పోస్టర్స్, 5399 బ్యానర్స్, ఇతర చోట్ల 4504, ప్రయివేటు స్థలాలకు సంబంధించి 1834 వాల్ పెయింటింగ్స్, 1776 పోస్టర్స్, 994 బ్యానర్స్ , ఇతర చోట్ల 649 తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. 10 వేల రూపాయల విలువ గల మద్యం తయారీకి నిల్వ చేసిన 100 లీటర్ల అక్రమ బెల్లం పానకం, లైసెన్సు లేకుండా అమ్ముతున్న 67 వేల 500 రూపాయల విలువ గల 900 లీటర్ల కల్లు, అక్రమంగా అమ్ముతున్న 44 వేల 395 రూపాయల విలువ గల 71 లీటర్ల మద్యం స్వాధీనపరచుకోవడం జరిగిందని, 22 మందిని బైండోవర్ చేశామని, అందులో ఒకరు ఉల్లంఘనకు పాల్పడినందున 30 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.

**క్షేత్రస్థాయిలో ఎన్నికల టీములు పకడ్బందీగా విధులు నిర్వహించాలి:** క్షేత్రస్థాయిలో ఎన్నికల టీములు పకడ్బందీగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు టి వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం వారు గుండాల మండల కేంద్రంలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీముల పనితీరును తనిఖీ చేశారు. అనంతరం 260, 261,262 నెంబరు పోలింగ్ స్టేషన్లను పరిశీలించి ర్యాంపు, త్రాగునీటి వసతి, విద్యుత్, టాయ్లెట్స్, వసతులను పరిశీలించారు. వెంట తహశీలుదారు జలకుమారి, అధికారులు ఉన్నారు. అనంతరం ఆత్మకూర్ ఎం. మండలం తహశీలుదారు కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తుల



వివరాలను పరిశీలించి పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలోగా దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. కాప్రాయిపల్లి వద్ద స్టాటిస్టికల్ సర్వైవల్ టీము పనితీరును తనిఖీ చేశారు. రాయపల్లి గ్రామంలో 278 పోలింగ్ స్టేషన్ తనిఖీ చేసి వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో తహశీలుదారు ఆండాళు, ఎండిఓ యాదగిరి, అధికారులు ఉన్నారు. క్షేత్రస్థాయిలో టీములు పకడ్బందీగా విధులు నిర్వహించాలని, ఎన్నికల నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు.

# బాలికల విద్య, రక్షణకు అందరూ కృషి చేయాలి

● అంతర్జాతీయ బాలికాదినోత్సవంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.మారుతీదేవి

నవతెలంగాణ-భువనగిరి

బాలికల యొక్క విద్య, వారి రక్షణ మరియూ వారి ప్రగతి సాధికారతకు అందరూ కృషి చేయాలని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మారుతీ దేవి అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బుధవారం భువనగిరి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బాలికా హక్కులు, రక్షణ, బాల్య వివాహాల నిషేధం, బాలికల హక్కులపై కల్పించిన జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ పథకము, బాలికా రక్షణ మొదలగు అంశాల పైన న్యాయ విజ్ఞాన సదస్సును కార్యదర్శి మరియు భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె.మురళీమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా



భువనగిరిలో..

మారుతి దేవి మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టాలని, బాలికలు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకూడదని తెలిపి, పోక్సో చట్టాలు, శిక్షలు విశదీకరించారు. బాలికలచే బాల్య వివాహల నిషేదిస్తామని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కె. మురళీమోహన్



రామన్నపేటలో..

మాట్లాడుతూ బాలిక హక్కులను కాపాడడానికి ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలన్నారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య మాట్లాడుతూ బాలికా సంరక్షణ ధ్యేయంగా సంఘంలో ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులతో పాటు కృషి చేయాలన్నారు. గర్భస్థ శిశువు పిండ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని తెలిపారు. జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ జోసెఫ్, మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డిలు మరియు పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింహులు బాలికలు భారత సంస్కృతికి, కుటుంబ వ్యవస్థకి, దేశ అభివృద్ధికి కీర్తి శిఖరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బాలికలు, పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేశం పాల్గొన్నారు. పారా లీగల్ వాలంటీర్లు ఇతర పాఠశాలలో కూడా రాంబాయి, మల్లేశం, శ్రీశైలం పాల్గొని బాల్యవివాహాన్ని అరికట్టేటట్టుగా ప్రతిజ్ఞ చేయించారు.

**రామన్నపేట:** బాలికలు అన్ని రంగాలలో, అన్ని స్థాయిల్లో ఉన్నతంగా ఎదగాలని న్యాయమూర్తులు ఏ ప్రదీప్, ఎస్ చందన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బాలికలు అన్ని స్థాయిలో చదువు, ఆటలు, ఉద్యోగం, సామాజికం, రాజకీయం అన్ని రంగాలలో ముందుండాలని వారు సూచించారు. ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, చట్టాల పట్ల అవగాహనతో ఉండాలని వార్తలు వారు అన్నారు. అనంతరం బాల్య వివాహాలను నివారించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయవాదులు నకరికంటి మొగులయ్య, మామిడి వెంకట్ రెడ్డి, బర్ల డేవిడ్, దంతూర్ సత్తయ్య, బాలగోని సాయి దీప్, హెడ్మాస్టర్, టీచర్లు, కోర్టు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి రూరల్:** అంతర్జాతీయ మహిళ దినోత్సవము సందర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో స్థానిక బాల సదన్ నందు గల చిన్నారులకు రానున్న దసరా సందర్భంగా నూతన వస్త్రాలను అందజేశారు.



భువనగిరి రూరల్‌లో..

ఈ కార్యక్రమంలో సి డబ్ల్యు సి చైర్మన్ బండారు జయశ్రీ, క్లబ్ సెక్రటరీ డాక్టర్ చాలా అశ్లేష, ఇన్నర్ వెల్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ ఈ లావణ్య, క్లబ్ నెంబర్ స్వప్న, సి డబ్ల్యు సి సభ్యులు శివరాజు, మల్లేశం, డిసిపిఓ సైదులు, బాల సదన్ సూపర్వైజర్ లలిత, సా మేనేజర్ సుష్మ, బాల సదన్ సిబ్బంది హాజరయ్యారు.

## 'ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం'

నవతెలంగాణ-బొమ్మలరామారం



ఆలేరు నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని బొమ్మల రామారం మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రామిడి శ్రవణ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి యనగండ్ల సుధాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టినటువంటి 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సలీం, నాగార్జున, గిరి, రాజు, మహేష్, దనిసిరామ్ నాయక్, వెంకటేష్ పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా సత్యనారాయణ



నవతెలంగాణ-తుర్కపల్లి

యాదద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా తుర్కపల్లి మండల కేంద్రం నికి చెందిన పశుల సత్యనారాయణ ను నియమిస్తూ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బర్రె నరేష్ నియామక పత్రం అందజేశారు. ఈ నియామకానికి సహకరించినా టీపీసీసీ అధ్యక్షులు శ్రీ ఎనముల రేవంత్ రెడ్డి , భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేన రెడ్డి , జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ్ రెడ్డి ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి - ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎలుగల రాజయ్య , పోతంచెట్టి వెంకన్న ,కుడుదల నగేష్ మాజీ ఎమ్మెల్యే జడ్పిటిసి , రాష్ట్ర అధికార ప్రతినిధి బోరెడ్డి అయ్యేద్య రెడ్డి, కల్లూరు రామచంద్రారెడ్డి ,తుర్కపల్లిపార్టీ మండల పార్టీ అధ్యక్షురాలు బోరెడ్డి జ్యోతి అయ్యేద్య రెడ్డి ,ఎంపీటీసీలు,సర్పంచ్లు,నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేస్తూ వచ్చే ఎన్నికలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటి మల్లేష్ యదవ్ , దానబోయిన నవీన్, రాజు ,ఆకుల వెంకటేష్ ,సిద్దులు , గాద మల్లేష్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ యువజన విభాగం సెక్రటరీ జనరల్‌గా శివకుమార్

నవతెలంగాణ-ఆలేరు టౌను



ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ ,గొంగిడి. మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆలేరు నియోజకవర్గ స్థాయి, బిఆర్ఎస్ యువజన విభాగం సమావేశంలో బిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం జనరల్ సెక్రెటరీగా, ఆలేరు పట్టణంలోని బహదూర్ పేటకు చెందిన వస్పరి శివకుమార్ ని, నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రనున్న అసెంబ్లీ ఎన్నికలలో శక్తివంచన లేకుండా పని చేస్తానన్నారు. ఎన్నికకు సహకరించిన అంగడి సునీత మహేందర్న రెడ్డి దంపతులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు గడ్డమీది. రవీందర్, యువజన విభాగం సభ్యులు పాల్గొన్నారు.

## పత్తికి రూ.10 వేలు, వరికి రూ.3.5 వేలు చెల్లించాలి

● తహశీల్దార్ కార్యాలయం ఎదుట న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-ఆలేరు టౌన్

రైతులు పండించిన పత్తి పంటకు క్వింటాలుకు రూ. 10,000, వరి క్వింటాలుకు రూ.3,500 మద్దతు ధర చెల్లించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరబోయిన రాజయ్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఏ ఐ కే ఎం ఎస్ ఆధ్వర్యంలో రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా, జనార్ధన్, రాజయ్యలు మాట్లాడుతూ ఖరీఫ్ వరి కోతలు ప్రారంభమై, పత్తి పంట రైతుల వద్దకు చేరి పదిహేను రోజులు కావస్తున్నప్పటికి ప్రభుత్వం నేటికీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వల్ల, ముందుగా కోసిన వరి ధాన్యంను, పత్తి పంటను మధ్య దళారులు అతి తక్కువ ధరకు కొనుగోలు చేస్తారని ఆరోపించారు. ప్రభుత్వమే సకాలంలో కొనుగోలు




కేంద్రాలను ప్రారంభిస్తే రైతులు, దోపిడీకి గురికారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్, పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ సీత, జిల్లా పీఓడబ్ల్యు నాయకురాలు తమ్మడి మాధవి, పద్మ, శశిరేఖ, తమ్మడి ఉమా, ప్రజా సంఘాల నాయకులు పిన్నపు రెడ్డి రాఘవ రెడ్డి, పద్మ సుదర్శన్, బర్మ బాబు, తమ్మడి అంజయ్య, ఇక్కిరి కుమార్, గుండు బిక్ష పతి, సాదుల శ్రీకాంత్, కర్రె స్వామి, శిఖిలం వెంకటేష్, ఊరడి రామ చంద్రు, కటికమోజు రాములు, కొమ్మిడి గోపాల్ రెడ్డి, తమ్మడి రమేష్, ఆర్ ఉదయ్, తమ్మడి మీనయ్య పాల్గొన్నారు.

# లోవోల్టేజీతో వినియోగదారుల ఇక్కట్లు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

నాణ్యమైన విద్యుత్తు సరఫరా వినియోగదారులకు ట్రాన్స్కో, అందించాల్సి ఉండగా , ఆలేరు పట్టణంలో, మండలంలోనూ గ్రామాలలో కొన్నిచోట్ల , విద్యుత్తు లో వోల్టేజ్ కారణంగా, విద్యుత్తు సమస్యలు వినియోగదారులకు తలెత్తుతున్నాయి. లో వోల్టేజ్ కారణంగా విద్యుత్ వినియోగదారుల ఇక్కట్లు పడుతున్నారు. దీనికి ప్రధాన కారణం విద్యుత్ వినియోగం పెరిగిపోయింది. వినియోగానికి తగ్గట్లుగా విద్యుత్ సరఫరా కావాల్సి ఉంది . విద్యుత్ సరఫరాలో ఎచ్చు తగ్గుల కారణంగా గృహ ఉపయోగకరమైన వస్తువులు టీవీలు, వాషింగ్ మిషన్లు, మిక్సీలు, కరెంటు మోటార్లు దగ్ధమవుతున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. బహదురుపేట రోడ్డు, స్థానిక బాలికల హాస్టల్, వడ్డెర బస్తి, మైత్రి కాలనీ సిల్కునగర్లలో సమస్య అధికంగా ఉందని స్థానికులు చెబుతున్నారు.లో వోల్టేజ్ కారణంగా ఫ్యాన్లు సైతం స్లోగా తిరుగుతున్నాయని విద్యుత్ వినియోగదారులు చెప్పారు. నూతన భవనాలు నిర్మాణం జరిగి, పట్టణం విస్తరించుతుండడంతో, విద్యుత్ వినియోగం పెరుగుతుండడంతో, వోల్టేజ్ సమస్య తలెత్తుతుంది అని తెలుస్తుంది.

**లోఓల్టేజ్ సమస్యను పరిష్కరిస్తాం: విద్యుత్ ఏఈ వెంకటేశ్వర్లు**

ఆలేర్ పట్టణంలోని బహదూర్పేట రోడ్డు ,బాలికల హాస్టల్ నుండి వడ్డెర బస్తి ,సిల్క్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ లో వోల్టేజీ సమస్య దృష్టికి వచ్చింది. సమస్య నివారణకు సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లు అదనంగా ఏర్పాటు చేస్తాం.

# టికెట్ ఎవరికిచ్చినా గెలుపు కోసం కృషి చేస్తా

● కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-వలిగొండ

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భువనగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే టికెట్లు ఏ సామాజిక వర్గానికి ఇచ్చిన తాను ముందుండి గెలుపునకు కృషి చేస్తానని కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు బుధవారం మండల కేంద్రంలో దేవిశ్రీ ఫంక్షన్ లో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం పాశం సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా కుంభం అనిల్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో గత తొమ్మిది సంవత్సరాలుగా కార్యకర్తల కోసం పని చేశానన్నారు పార్టీ అభివృద్ధికి కృషి చేశా అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎన్ని గ్రూపులో ఉన్న టికెట్ ఇచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపునకు కృషి



చేస్తానన్నారు అనిల్ రెడ్డి పార్టీలో లేని రెండు నెలల్లో కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉండి పార్టీని కాపాడినట్టు తెలిపారు బీసీగా టికెట్ వస్తే తనకు మద్దతు అనిల్ కుమార్ రెడ్డి ఉండాలని సభా వేదిక నుంచి కోరారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## గవర్నర్‌ని కలిసిన మాజీ జెడ్పీటీసీ పరమేశ్వర్

నవతెలంగాణ-ఆలేరు టౌన్



నేషనల్ కో-ఆపరేటివ్ యూనియన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాదులోని తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ భవనంలో దక్షిణాది రాష్ట్రాల సహకార సంఘాల కాన్ఫరెన్స్ సమావేశం జరగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర రాజన్‌తో కలిసి ఆలేరు మాజీ జెడ్పిటిసి సభ్యులు బొట్ల పరమేశ్వర్ సహకార ధర్మపీఠం ప్రతినిధిగా సమావేశానికి హాజరయ్యారు. ఈ సంర్భంగా గవర్నర్ తమిళసై సౌందరారజన్‌ని పరమేశ్వర్ మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు.

## డీసీసీబీ చైర్మెన్ మహేందర్ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మున్నూరు కాపు సంగం ఆధ్వర్యంలో బుధవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గంగిడి మహేందర్ రెడ్డికి ఆయన నివాసం వద్ద శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరుతూ వినతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగం అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎలుగల. అంజయ్య, గౌరవ అధ్యక్షులు, ఎలగల. పాపయ్య, జిల్లా ఆర్టిపి సభ్యులు పంతం కృష్ణ, సంఘం సభ్యులు యేలుగుల కుమారస్వామి, పూల మహేందర్, జంగిటి యాదగిరి, సోమాశెట్టి చిన్న, గాండ్ల రమేష్, కందుల యాదగిరి, ఎలుగల మహేందర్, ఎలుగల పాపయ్య, ఏలుగల బాలరాజు, మడికొండ బాలరాజు, యేలుగల జగన్, శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

బేడ బుడిగ జంగాల కాలనీకి చెందిన మొతే ఆశీర్వాదం రెండు రోజులుగా చికిత్స పొందుతూ అనారోగ్యంతో బుధవారం మరణించగా బిర్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బీర్ల ఐలయ్య మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. తక్షణ సహాయంగా రూ.5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగాల సంఘం నాయకులు మోతే వెంకటేశు, వారణాసి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు పనులను ఆపిన భూ నిర్వాసితులు

నవతెలంగాణ-భువనగిరి రూరల్



కాలేశ్వరంప్రాజెక్టులో భాగంగా భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామం వద్ద చేపడుతున్న రిజర్వాయర్ పనులను తిమ్మాపురం భూ నిర్వాసితులు తమ ఇండ్ల నష్టపరిహారం, భూముల నష్టపరిహారం ఇవ్వాలంటూ వల్దాస్ రాజ్ కాళభైరవ ఆధ్వర్యంలో ప్రాజెక్టు కట్ట పనులను ఆపి నిరసన తెలిపారు. దాదాపు 2 గంటల పాటూ పనులను ఆపారు. ఈ సందర్భంగా వల్దాస్ రాజ్ కాళభైరవ మాట్లాడుతూ రోజులు గడుస్తున్నా ప్రాజెక్టు పనులు పూర్తికావస్తున్నా ఇంత వరకు ఇండ్ల నష్టపరిహారం, భూముల నష్టపరిహారం ఇవ్వడం లేదని ఆవెదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ఈఈ కురుషిద్ , ప్రాజెక్టు ఇంచార్జీ రమణారెడ్డి అక్కడికి చేరుకుని ఈ నెల 25వ తేదీ వరకు నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు. అనంతరం ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడి హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు కుషంగల ప్రభాకర్, బిచ్చాల మహేష్, పిన్నం పాండు, పిన్నం గనేష్, నారాయణ, గండయ్య, బాలక్రిష్ణ, బాలరాజులు పాల్గొన్నారు.

## జీపీ కార్మికునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తూప్రాన్ పేట గ్రామపంచాయతీ సిబ్బంది వాటర్ మెన్ పుస్కూరి రమేష్‌కు చికిత్స నిమిత్తం అతని భార్యకు సర్పంచి చక్రం జంగయ్య, బిఎంఎస్ చైర్మన్ వార్డు సభ్యుడు బక్కతట్ల లింగస్వామి యాదవ్ చెరొక పదివేల రూపాయల చొప్పున అందజేశారు. బుధవారం రమేష్ చికిత్సపొందుతున్న హాస్పిటల్‌లో అతని భార్యను పరామర్శించారు. ఛాతిలో ఇన్ఫెక్షన్ వల్ల హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. రమేష్‌కు పిల్లలు ఒక అబ్బాయి, ఒక అమ్మాయి ఉన్నారు. దాతలు ఎవరైనా ఉంటే తోచిన సాయం చేయగలరని రమేష్ భార్య కోరింది.

## అండర్-17 రగ్బీ క్రీడలకు జై కేసారం విద్యార్థులు

నవతెలంగాణ చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏం.హర్షిత,జి. సింధు,ఎం.చందన, ఏ.నందిని, ఏం.కళ్యాణి ఈనెల 12 నుండి 14వ తేది వరకు మహబూబాద్ జిల్లా తొర్రూరు లో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్-17 రగ్బీ క్రీడలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా తరుపున రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనారు.తొర్రూర్ లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు జై కేసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అంబటి రేణుక పర్యవేక్షణలో శిక్షణ తీసుకున్నారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనరని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుధవారం ఎం.మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు పాల్గొంటున్న పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కోర్పూరి సైదులు, ఎంపీటీసీ సభ్యులు పందుల శ్రీశైలం, ఉపసర్పంచ్ బి.యమున, ఉపాధ్యాయులు అభినందించారు.

## బీఆర్ఎస్‌లో చేరిన తుక్కాపురం, వీరవెల్లి మహిళలు

నవతెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరి మండలం వీరవెల్లి కాంగ్రెస్ పార్టీ మహిళా గ్రామశాఖ అధ్యక్షురాలితో పాటు 50 మంది మహిళలు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి , ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారితో పాటు మండలంలోని ముస్త్యాల పల్లి, తుక్కాపురం గ్రామాల నుండి 100 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బి ఆర్ ఎస్ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు.భువనగిరి నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో జరిగిన అభివృద్ధిని చూసే, పైళ్ల శేఖరన్న తోనే మా అడుగులు అని నిర్ణయించుకున్నాం అని వీరవెల్లి గ్రామ మహిళలు కాదంతొక్కారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
గురువారం | అక్టోబర్ 12,2023 | www.navatelangana.com

# దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలంలోని కుర్మపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి బుధవారం రూ.21 వేల ఆర్థిక సాయాన్ని కట్ట మహేష్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో అందరు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడారి మహేష్, కొడారి అంజి, రవి, శ్రీను, లింగం, మహేందర్, వెంకటేష్, పర్వతాలు యాదవ్, మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌ఎస్.ప్రవీణ్ కుమార్‌ను కలిసిన వినోదచారి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పర్యటనకి మంగళవారం వచ్చిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ని నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి కొల్లు వినోదాచారి కలిశారు. రానున్న ఎలక్షన్‌లో తనకు ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ ఇవ్వాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని కోరారు. అందుకు ఆయన కూడా సానుకూలంగా స్పందించారని వినోదాచారి తెలిపారు. రేపు రాబోయేది బహుజన రాజ్యమే నీలగిరి గడ్డపై నీలి జెండా ఎగిరేసేంతవరకు పోరాటం చేస్తానని తెలిపారు.

# మహిళా రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలి

- కుల గణన చేయాలి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-భువనగిరి రూరల్




కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మోత్కూరులో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వర్యంలో జరిగిన మోత్కూర్,గుండాల,ఆత్మకూర్(ఎ),అడ్డగూడూర్ మండలాల ప్రాంతీయ రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్లు అమలు చేయడంలో ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆర్ఎస్ఎస్ భావజాలంతో వున్న బిజెపి దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించి కుల మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ అవసరాల కోసం తప్ప దేశ ప్రజలను కాపాడే దిశగా పని చేయడంలేదని విమర్శించారు.దేశ వ్యాప్తంగా కుల గణన జరుగకుండా, కులాలకు సీట్లు కేటాయించకుండా, మహిళ రిజర్వేషన్లు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పకుండా ప్రచార ఆర్భాటం కోసం బిల్లుకు ఆమోదించారు తప్ప అమలు చేయడంలో ఈ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,గుండాల సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు, ఆత్మకూర్ మండల కార్యదర్శి వేముల బిక్షం,అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, రాచకొండ రాములమ్మ, సత్యనారాయణ లు పాల్గొన్నారు.

# నేను ఏడవను..పేదల కన్నీళ్లు తుడుస్తా

- బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్న వాళ్లకే సంక్షేమ పథకాలు
- భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్న వాళ్లకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని, నేను ఏడవను పేదల కన్నీళ్లు తుడుస్తా అని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. బుధవారం నల్లగొండ మండలంలోని గుట్టకింది అన్నారం, అన్నారెడ్డిగూడెం, ముషంపల్లి, ఐతవారి గూడెంలలో ఎంపీ కోమటిరెడ్డి ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో గ్రామస్తులు, పార్టీ శ్రేణులు ఎంపీకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ నల్లగొండ నియోజకవర్గాన్ని తన హయాంలో అభివృద్ధి చేశానే తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. సంక్షేమ పథకాలన్నీ గులాబీ పార్టీ నాయకులకే దక్కుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. జండుబాంతో ఏడవడం, నటించడం తనకు రాదని, పేదవాళ్లకు ఎలాంటి సమస్య వచ్చిన వారికి అండగా ఉండి కన్నీళ్లు తుడుస్తానని పేర్కొన్నారు. జండుబాంతో ఎడ్చి గెలిచిన తర్వాత నల్లగొండ నియోజకవర్గ ప్రజలను నాలుగేళ్లు ఏడిపించిన నాయకునికి తగిన గుణపాఠం తప్పదన్నారు. గత ఎన్నికల మాదిరిగా బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని సూచించారు. 24 గంటల కరెంటు ఎక్కడ ఇవ్వడం లేదని ఆరోపించారు. తనకు రాజకీయ జీవితం ప్రసాదించిన నల్లగొండ నుంచే పోటీ చేస్తున్నానని, అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తాను ఏ పదవిలోనైనా ఉంటానన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 75 సీట్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఎంపీటీసీ బీరం స్వాతి కరుణాకర్‌రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని విధిగా పాటించాలి

- మున్సిపల్ అధికారులు హెడ్ క్వార్టర్స్ దాటి వెళ్ళరాదు
- 72 గంటల్లోగా రాతలను తుడిచి వేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్

**నల్లగొండ కలెక్టరేట్:** ఎన్నికల ప్రవర్తనా నియమావళిని జిల్లాలో ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి రిటర్నింగ్ అధికారులు, ఎంసీసీ నోడల్ అధికారులు ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ కోడ్ అమలు రిపోర్ట్ నిర్ణీత ప్రొఫార్మా లలో అందించాలని అధికారులను ఆదేశించారు. మోడల్ కోడ్ అమలు అధికారులు ఎంపిడి ఓలు, మున్సిపల్ కమిషనర్‌లు తమ హెడ్ క్వార్టర్ వదలి వెళ్ళ రాదని అన్నారు. 72 గంటలలోగా అన్ని ప్రభుత్వ, పబ్లిక్, ప్రైవేట్ స్థలాల్లో గోడలపై రాతలు, ఫ్లెక్సీలు, ఫోటోలు, గుర్తులు, పోస్టర్‌లు వెంటనే తొలగించాలని మోడల్ కోడ్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గాల వారిగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు విధులు కేటాయించడం జరిగిందని, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున అధికారులు ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు సి.విజిల్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ సర్వే లెన్స్ బృందాలు ఎన్నికల సంబంధిత ఫిర్యాదులపై స్పందించాలని, మద్యం, నగదు, కానుక పంపిణీపై ప్రత్యేక నిఘా ఉంచాలని, సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై స్పందించాలని తెలిపారు. సి - విజిల్ ద్వారా ఫిర్యాదు అందిన 100 నిమిషాలలో సంబంధిత ప్రదేశానికి చేరుకొని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డీపీఓ విష్ణు వర్ధన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

**10 లక్షలకు మించి లావాదేవీలు జరిపితే సమాచారం అందివాలి**

**అభ్యర్థులు బ్యాంక్ అకౌంట్ లు తెరచి మానిటరింగ్ చేయాలి**

10 లక్షల రూపాయల కంటే ఎక్కువ లావాదేవీలు జరిగితే ఇన్ కమ్ టాక్స్ డిపార్ట్మెంట్, జిల్లా యంత్రాంగానికి రోజువారీగా సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ బ్యాంక్ కంట్రోలర్‌లకు సూచించారు. రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున బ్యాంక్‌లలో అనుమానాస్పద, నగదు తరలింపుపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ బ్యాంక్ కంట్రోలర్‌లతో సమావేశం నిర్వహించి ఆదేశాలు జారీ చేశారు. అనుమానాస్పద లావాదేవీలపై కూడా ప్రతి రోజు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. పోటీ చేయనున్న అభ్యర్థులు బ్యాంక్ అకౌంట్‌లు త్వరగా తెరచి మానిటరింగ్ చేయాలన్నారు. యూపీఐ ద్వారా పలు లావాదేవీలు జరిపిన అకౌంట్‌లు మానిటర్ చేయాలని, అందుకు సంబంధించిన నివేదిక సంబంధిత బ్యాంక్ ప్రధాన శాఖ నుండి సేకరించాలని, సమాచారం జిల్లా అధికారులకు అందించాలని తెలిపారు. బ్యాంక్‌లు ఒక బ్రాంచ్ నుండి మరో బ్రాంచికి, ఏటీఎంలో లోడింగ్ చేసేప్పుడు సరైన డాక్యు మెంట్‌లు, గుర్తింపు కార్డ్ కలిగి ఉండాలన్నారు. ఏటీఎం వెండర్‌లు బ్యాంక్‌కు సంబంధం లేని ఎటువంటి నగదు కల్గి ఉంటే సంబంధిత బ్యాంక్‌లు బాధ్యత వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎల్‌డీఎం శ్రామిక్, బ్యాంక్ కంట్రోలర్‌లు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులపై సమీక్షించిన కలెక్టర్**

**ప్రారంభించని పనులను వాయిదా వేయాలి**

జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనుల వివరాలను జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ సమీక్షించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఎన్ఆర్ఈజీఎస్, ఆర్ అండ్ బీ, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్, మున్సిపల్,ఇంజనీరింగ్ విద్య సంక్షేమం తదితర శాఖల ఇంజనీర్ల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున ప్రస్తుతము జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులు ఎన్నికల నిబంధనల మేరకు జరగాలన్నారు. ఇప్పటివరకు ప్రారంభించని పనులను ఎన్నికల కోడ్ ముగిసే వరకు వాయిదా వేయాలన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, నూతన పనులు చేపట్టరాదని సూచించారు. మున్సిపల్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మొదలగు శాఖల అధీనంలోని అతిథి గృహాల్లో ఆయా నియోజకవర్గాల ఆర్వోలకు అప్పగించాలన్నారు.నియోజకవర్గం కేంద్రాలలో ఆర్ఓ కార్యాలయాలకు అవసరమైన మరమ్మతులు, రిపేర్లు, టాయిలెట్స్ వంటి మౌళిక సదుపాయాల పనులు చేయాలని సంబంధిత శాఖల ఇంజనీర్లను, అధికారులను కోరారు. ఈ సమావేశంలో సీపీఓ బాలశౌరి, అర్ అండ్ బి ఈ ఈ నరేందర్ రెడ్డి, అర్ద బ్ల్యుఎస్. ఈఈ.ముజీబుద్దీన్,పిఆర్ ఎస్ఈ తిరుపతయ్య, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరులో పట్టుబడిన రూ.45 లక్షలు

నవతెలంగాణ-చిలుకూరు



ఎన్నికల కోడ్ అమలులో భాగంగా మండల కేంద్రంలోని కోదాడ-హుజూర్‌నగర్ జాతీయ రహదారిపై బుధవారంపోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా 45 లక్షలు పట్టుబడ్డాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ...జాతీయ రహదారి 167 పై తనిఖీలు నిర్వహిస్తుండగా టీఎస్ 04 ఎఫ్ జె 46 25 నెంబర్ గల కారు కోదాడ నుండి హుజూర్నగర్ వెళ్తుండగా కారును ఆపి తనిఖీ నిర్వహించగా ఆ కారులో 45 లక్షలు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. కారులో ఉన్న చీరాల సాయికుమార్ బ్యాంకు ఉద్యోగిని విచారణ చేయగా ఆ డబ్బుకు సంబంధించిన తగిన ఆధారాలు చూపించకపోవడంతో ఆ డబ్బులను సీజ్ చేసి ఆ డబ్బులను ఫ్లయింగ్ స్క్వాడ్ పాండు యాదవ కు అప్పగించినట్లుగా చిలుకూరు ఎస్సై చల్ల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ తనిఖీలు ఎంపీడీవో ఏదయ్య ఆర్ఐ మంజుల, ఏఎస్ఐ పులి వెంకటేశ్వర్లు,, పోలీసులు పాల్గొన్నారు.

**కోదాడరూరల్ :** ఎన్నికల సందర్భంగా వాహనాల తనిఖీల్లో భారీగానే నగదు పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. బుధవారం మండల పరిధిలోని రామాపురం ఎక్స్ రోడ్ చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీల్లో నాగారం మండలం ఈటూరుకు చెందిన చేపల వ్యాపారి నర్ల నరేష్ కుమార్ మారుతి సుజుకి వాహనంలో పడవలు కొనుగోలు చేసేందుకు 1.50 లక్షల రూపాయలు తీసుకువెళ్తుండగా పట్టుకున్నారు. మరో ఘటనలో నాగపూర్ కు చెందిన అతావుల్లా ఖాన్ గ్రానైట్ కొనుగోలు చేసేందుకు ప్రకాశం జిల్లా మార్టూరు కు 1.96 లక్షలు తీసుకెళ్తుండగా పోలీసులు స్వాధీనం చేసుకొని ఫ్లయింగ్ స్క్వాడ్ కు విచారణ నిమిత్తం అందజేశారు. భారీ మొత్తంలో నగదును వాహనాల్లో తరలించవద్దు అని టౌన్ సిఐ రాము తెలిపారు.

**అనంతగిరిలో 7 లక్షలా 30వేలు స్వాధీనం**

బుధవారం అనంతగిరి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్మరబండపాలెం చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా టిఎస్ 08ఈఎ 7402 అనే వాహనంలో హుజునగర్ మండలం కరక్కాయల గూడెం గ్రామానికి చెందిన చింతకుంట్ల కోటేశ్వర్ రావు అనే వ్యక్తి నుండి సుమారు రూ.7 లక్షలా 30 వేలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతనిపై కేసు నమోదు చేసుకుని సీజ్ చేసిన నగదు ను ఫ్లయింగ్ స్క్వాడ్ కు అందించనున్నట్లు ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపారు.

**1.30,000 నగదు సీజ్ ఎలక్షన్ కమీషన్ కు అందజేత**

**నేరేడుచర్ల :** నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి చౌరస్తా దగ్గర నేరేడుచర్ల ఎస్ఐ పి. పరమేష్ ఒక లక్ష 30 వేల రూపాయలు నగదును పట్టుబడి చేసి ఎలక్షన్ కమిషన్‌కు అందజేసిన సంఘటన నేరేడుచర్ల లో చోటుచేసుకుంది. ఎస్సై పరమేశ్ తెలిపిన వివరాల ప్రకారం... తన సిబ్బంది తో కలిసి మండలంలోని చిల్ల పెల్లి చౌరస్తా వద్ద సాయంత్రం ఐదు గంటల సమయంలో వెహికిల్ చెకింగ్ చేస్తుండగా విజయవాడకి చెందిన ఎలిశెట్టి కోటయ్య కారు AP39 BB5940 1,30,000 తరలిస్తుండగా, ఆ డబ్బు కి సరైన డాక్యుమెంట్స్, ఆధారాలు చూపించక పోవడంతో సీజ్ చేసి ఎలెక్షన్ కమిషన్ అందజేసినట్టు తెలిపారు.

**తిరుమలగిరి :** మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్స్, పోలీసులు బుధవారం వాహనాలను తనిఖీ చేశారు. TS28G5459 నెంబర్ గల స్కూటీ పైన శివారపు కిరణ్ కుమార్ అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు తనిఖీ చేశారు. బ్యాగును పరిశీలించగా దానిలో సరైన ఆధారాలు లేకుండా 74,500 నగదు 10 తులాల బంగారం అంచనా విలువ ఐదు లక్షలు 15 కేజీల వెండి ఉందని ఎంపీఓ మారయ్య, ఎస్సై వై.ప్రసాద్ తెలిపారు. వాటిని సీజ్ చేసి కలెక్టర్ కార్యాలయానికి పంపించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు చైతన్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా గెలిపిస్తే సమస్యలు శాశ్వతంగా పరిష్కరిస్తా



- వేముల వీరేశం

**నకిరేకల్:** రానున్న ఎన్నికల్లో తనకు మద్దతిచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే స్టేడియంలో నెలకొన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తానని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం మార్నింగ్ వాక్‌లో భాగంగా పట్టణంలోని మినీ స్టేడియంలో వాక్ చేస్తున్న వారిని కలిసి తనకు మద్దతు తెలపాలని కోరారు. స్టేడియంలో, ఇండోర్ స్టేడియంలో ఉన్న క్రీడాకారులను కలిశారు. స్టేడియం చైర్మెన్ రాచకొండ శ్రీధర్ స్టేడియంలో ఉన్న డ్రైనేజీని మార్చాలని, ప్రహరీ గోడను పునర్నిర్మించాలని, చిన్నారులకు క్రీడా సామాగ్రిని సమకూర్చాలని కోరారు. అందుకు స్పందించి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ప్రముఖ న్యాయవాది బొబ్బల నరసింహారెడ్డి, క్రీడాకారులు, వాకర్లు ఉన్నారు.

# ముదిరాజులు అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా పెట్టుకోవాలి

**సూర్యాపేట:** రానున్న అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ముదిరాజులు పెట్టుకొని ఏకం కావాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్ల కరుణాకర్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్ వద్ద గల సంఘ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 6 వల్ల మత్స్యకారులకు ఎలాంటి న్యాయం జరగలేదని తెలిపారు.50 లక్షల జనాభా ఉన్న ముదిరాజులకు అసెంబ్లీ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు 18 అసెంబ్లీ సీట్లు, 3 పార్లమెంట్ సీట్లు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కోల కర్నాకర్, చెక్కల వీరభద్రం, గంగరబోయిన శ్రీనివాస్, చెక్కల నాగరాజు, నీలం కృష్ణ శ్రీను, జంగం వెంకటేశ్వర్లు, వెంకన్న అంజనేయులు, మామిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
ఎలక్షన్ టాక్
గురువారం | అక్టోబర్ 12,2023 | www.navatelangana.com

## ఆర్థిక సాయం అందజేత



**నవతెలంగాణ-రాజాపేట**

రాజాపేట పట్టణ కేంద్రానికి చెందిన శ్రీరాముల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ తరఫున రూ.5000 ఆర్థిక సహాయం అందజేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఊట్కూరి అశోక్ , దాచేపల్లి రాజు,సంగం మధు,చిగుళ్ల బిరయ్య,చింతల కోటయ్య, చింతల కృష్ణ, కోయ ఉపేందర్,కోయ మధు,సంగం వేణు, సిద్ధులు,ఎర్రగోకుల కృష్ణ ,సాధల్, పౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు



**నవతెలంగాణ-నకిరేకల్**

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డుకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు సుమారు 50 మంది స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో గులాబీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో తండు లింగయ్య, చనగాని జనార్ధన్, తండు సైదులు, చనగాని సైదులు, చనగాని వెంకన్న, తండు అంజయ్య, చనగాని రమేష్, తండు నాగరాజు, తండు సత్యనారాయణ, చనగాని యాదగిరి, తండు శ్రీను, తండు అంజయ్య, చనగాని భవాని ఉన్నారు.

# సబ్బండ వర్గాలను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం

- **ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**నవతెలంగాణ- నేరేడుచర్ల**



గడిచిన తొమ్మిదేండ్లలో సబ్బండవర్గాల ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో కోనతం రామిరెడ్డి, కొనిజేటి జ్యోతిబాబు, బాదే నాగరాజు,కొణతం బక్క వెంకట్ రెడ్డి, వల్లంసెట్ల కృష్ణయ్య, రవీందర్ రెడ్డి వీరితో పాటు సుమారు 150 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో ఎన్నికల ప్రక్రియ మొదలైందని, కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని ఒక నిశ్శబ్ద విప్లవం మొదలైందని, అది తుఫానై సునామిగా మారుతుందన్నారు. రాష్ట్రాన్ని దోచుకుతింటున్న దోపిడీ దొంగలను తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రజలు తరిమికొట్టబోతున్నారని అన్నారు. హుజూర్‌నగర్‌లో దొంగలు ముఠా జనం మీద పడి దోచుకోవడం దాచుకోవడం తమ లక్ష్యంగా మేనిఫెస్టోలో పెట్టుకున్నారన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా చేస్తూ , వైన్ షాప్ ఓనర్ల నుండి కమిషన్లు తీసుకుంటూ అధిక ధరలకు వైన్స్ అమ్మి స్తున్నారని విమర్శించారు. నేరేడుచర్లలో రోడ్డు వెడల్పులో ఇల్లులు కోల్పోయిన వారికి ఇంతవరకు న్యాయం జరగలేదన్నారు. దళితులకు మూడు ఎకరాలు, దళిత బంధు ఎంతమంది దళితులకు ఇచ్చారని, ఎంతమంది బీసీలకు బీసీ బంధు ఇచ్చారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతు బెదిరిస్తున్నారని, చైతన్యవంతమైన,నేరేడుచర్ల పట్టణ, మండలం ప్రజలు బీఆర్ఎస్ నాయకులను తరమి వేయాలన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ,మండల అధ్యక్షులు, చిన్న వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి, కౌన్సిలర్ బచ్చలకూరి ప్రకాష్, జితేందర్ రెడ్డి, రణపంగ నాగయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,పాలక వీడు ఎంపీపీ గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతీలాల్,సురేష్ రెడ్డి, శేషి రెడ్డి,శ్రీను, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మతాలు,కులాలవారికి సమప్రాధాన్యతనిస్తున్నాం

- **ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్**
- **'గాదరికిశోర్‌కుమార్ వెంటే ఉంటాం'**
- **వివిధ పార్టీల నుంచి చేరికలు**

**నవతెలంగాణ-తిరుమలగిరి**



తెలంగాణ ప్రభుత్వం హాయంలో అన్ని మతాల కులాల వర్గాల వారికి సమాన ప్రాధాన్యతలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం వివిధ మండలాలు నూతనకల్, మోత్కూర్ లతోపాటు తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న కులవృత్తులను ఆదుకోవాలనే ఉద్దేశంతో వృత్తిదారులకు చేయూతనందిస్తు న్నామన్నారు. బీడు బారిన భూముల్లో గోదావరి జలాలను పారించి సస్యశ్యామలం చేశామన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ, విద్యుత్ రంగాల్లో నియోజకవర్గంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ నాయకులు పల్లె చెందు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో గత పది సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి చూసి ఆపదలో ఉన్న వారిని ఆదుకునే సంఘటనలు తెలుసుకొని పార్టీలకతీతంగా సమదృష్టితో చూస్తూ సంక్షేమం అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నామన్నారు. మా సంపూర్ణ మద్దతు కిషోర్ కుమార్ కి అని రాబోయే ఎన్నికల్లో గాదరి వెంటే ఉండి కారు గుర్తుకు ఓట్లు వేసి మూడోసారి గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు దూపటి రవీందర్, యాకూబ్ నాయక్ పార్టీలో చేరిన వారు బుస్సపురం శ్రీకాంత్ చారి, గిలకత్తుల వెంకన్న, ఆలకుంట్ల సందీప్, జనగాం గణేష్, బుసపురం మహేష్ చారి, మారోజు వీరాచారి, గునుగుండ్ల నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలి



- **నియోజకవర్గంలో 263 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు**
- **రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ బీ.చెన్నయ్య**

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు వచ్చిందని, ఇకనుంచి పార్టీలు అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల నిబంధనలకులోబడి వ్యవహరించాల్సి ఉంటుందని మిర్యాలగూడ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ బీ.చెన్నయ్య తెలిపారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3 జారీ చేస్తామని ఆ రోజు నుంచే నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. నవంబర్ 10 వరకు నామినేషన్లను స్వీకరించనున్నట్టు తెలిపారు. నవంబర్ 13 న నామినేషన్ల పరిశీలన చేస్తామని, నవంబర్ 15 వరకు నామినేషన్లను ఉపసంహరణకు గడువు ఉంటుందన్నారు. నవంబర్ 15న సాయంత్రం పోటీ చేసే అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం జరుగుతుందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో పురుషులు.1, 11,169, మహిళలు, 1,14,434, థర్డ్ జెండర్ 23, మొత్తం ఓటర్లు 2,25,626 ఉన్నారని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంగా 263 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, మాడుగులపల్లి మండలంలో 20 కేంద్రాలు, వేములపల్లి మండలంలో 25 పోలింగ్ కేంద్రాలు, దామరచర్ల మండలంలో 47 పోలింగ్ కేంద్రాలు, అడవి దేవులపల్లి మండలంలో 17 పోలింగ్ కేంద్రాలు, మిర్యాలగూడ మండలం, మిర్యాలగూడ పట్టణంలో 154 పోలింగ్ కేంద్రాలను కలుపుకొని మొత్తం 263, అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సౌకర్యాలను కల్పించనున్నట్టు పేర్కొన్నారు. ఓటు వేసే సమయంలో గుర్తింపు పొందిన 12 కార్డులలో ఏదో ఒకటి కార్డు తీసుకొని వచ్చి ఓటు హక్కును వినియోగించుకోనే అవకాశం కేంద్ర ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్తు, మంచినీటి, ఫర్నిచర్, వృద్ధుల కోసం వీల్ చైర్ల సౌకర్యం కల్పించనున్నట్టు చెప్పారు. 80 సంవత్సరాలు గల వృద్ధులకు, కోవిడ్ బారిన పాడిన రోగులకు ఎన్నికల సంఘం ఇంటి వద్ద నుంచి ఓటు హక్కును వినియోగించుకునేందుకుగాను పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పింస్తున్నామన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఐదు మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. యూత్, దివ్యాంగ, మహిళలతో పాటు ఐదు కేంద్రాలను మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తనిఖీలు చేసేందుకు ఎఫ్ఎసి 3 టీంలు,(9 బృందాలు) ఎం సీసీ 3 టీంలు, 6 ఎస్ఎస్‌టీ, టీమ్ లు,1 వీఎస్టీ టీమ్,1. వీడియో టీం, 1 అకౌంటెంట్ టీమ్, ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎన్నికల సంబంధించిన సమస్యలు, ప్రలోభాలు, ఇతర అంశాలపై ఫిర్యాదులను టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి చెప్పవచ్చని, "సి విజిల్" యాప్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని రిటర్నింగ్ తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల సంఘం నిబంధన మేరకు భద్రతా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి తహసీల్దార్ హరిబాబు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ కల్పన, సీనియర్ అసిస్టెంట్ జాన్ షరీఫ్ ఉన్నారు.



## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- **రిటర్నింగ్ అధికారి వెంకట్ రెడ్డి**

**నవతెలంగాణ -తుంగతుర్తి**

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ ,ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్ రెడ్డి. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డీఎస్పీ రవి కుమార్ తో కలిసి అన్ని రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 30న ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.ఎన్నికల ప్రచారంలో అన్ని రాజకీయ పార్టీలు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు ,స్పీకర్లు పెట్టి సమావేశాలు నిర్వహించవద్దని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,ఎవరైనా 50 వేల రూపాయలకు మించి తీసుకెళ్తే అందుకు సంబంధించిన వివరాలు చూపాల్సి ఉంటుందని తెలిపారు.నియోజకవర్గంలో మొత్తం 326 పోలింగ్ కేంద్రాలు ఉంటాయని ,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా 80 సంవత్సరాలు పైబడిన మరియు దివ్యాంగులు ఎవరైనా పోలింగ్ కేంద్రాలకు రాలేని ఎడల వారికి బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కేంద్ర ఎన్నికల సంఘం కల్పించిందన్నారు.నియోజకవర్గంలో మొత్తం 248556 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో స్త్రీలు 123722 ,పురుషులు 124726, ట్రాన్స్ జెండర్ లు 8 ఉన్నారని వెల్లడించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్య బద్దంగా స్వేచ్ఛగా ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ యాదగిరి రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

- **అధికారులు ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలి**
- **రాచకొండ సీపీ డీఎస్.చౌహాన్**

**నవతెలంగాణ-భువనగిరి రూరల్**



రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ ఐపిఎస్ పోలీసు సిబ్బందితో ఈరోజు ఉప్పల్ ట్రాఫిక్ డీసీపీ ఆఫీస్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం సీపీ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లీ ఎలక్షన్ల కోసం నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పని చేయాలనీ, ఎన్నికలను ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, ఒకటికి రెండుసార్లు విషయాలు తెలుసుకొని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని, ఎన్నికల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తుల మీద నిఘా వేసి ఉంచాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలని, ఎన్నికల నిర్వహణ పరికరాలు తీసుకెళ్ళే రూట్ చెక్ చేసుకోవాలని పేర్కొన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద ప్రతిష్ట భద్రత ఏర్పాటు చేయాలని మరియు అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. అత్యవసరం ఉన్న పోలింగ్ స్టేషన్ ప్రాంతాలలో సిసి కెమెరాల ఏర్పాటు, పోలింగ్ స్టేషన్ లో మౌలిక సదుపాయాల ఏర్పాటు ముందుగానే చూసుకోవాలని, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాలని, ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో ఎదురైన సమస్యలను సృష్టించిన వారి పై పూర్తి నిఘా ఉంచాలని, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టించే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియోలు వైరల్ చేసే విషయాలు, చిన్న విషయాలైన ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండేలా చూడాలని,సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ అట్టి గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ సీపీ అంబర్ కిషోర్ ఝ, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, రాచకొండ ట్రాఫిక్ డిసిపి 1 అభిషేక్ మహంతి, మల్కాజిగిరి డీసీపీ దరావత్ జానకి , ఎస్ఓటి డిసిపి 1 గిరిధర్ , మహేశ్వరం డిసిపి శ్రీనివాస్ ఐపీఎస్, ఎస్బీ డీసీపీ బాలస్వామి ఐపిఎస్, డీసిపి సైబర్ క్రైమ్ అనురాధ, డీసీపీ అడ్మిన్ ఇందిరా, ఎల్బీ నగర్ డీసీపీ సాయి శ్రీ, ట్రాఫిక్ డీసీపీ 2 శ్రీనివాసులు, ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్, డీసీపీ క్రైమ్స్ అరవింద్, అడిషనల్ డీసీపీలు పాల్గొన్నారు.

# మంత్రి జగదీశ్‌రెడ్డిని గెలవనీయం

- **కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఎవరికి వచ్చిన కలిసికట్టుగా పనిచేస్తాం**
- **ఐటీ హబ్ నుంచి ఈవీఎం ను వెంటనే తొలగించాలి**
- **బీఆర్ఎస్ కు వత్తాసు పలుకుతున్న అధికారులపై ఈసీకి ఫిర్యాదు చేస్తాం**
- **టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి**



**నవతెలంగాణ-సూర్యాపేట**

రానున్న ఎన్నికల్లో మంత్రి జగదీశ్‌రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లో గెలవనియమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో బీసీ బందు, దళిత బందు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు , గృహలక్ష్మి ఇలా ప్రభుత్వ పథకాలు అన్నీ కూడా బిఆర్ఎస్ కండువా కప్పుకున్న వాళ్లతో పాటు 30శాతం కమిషన్ ముట్ట చెప్పిన వాళ్ళకు మాత్రమే వర్తింప చేస్తున్నారనీ ఆరోపించారు. నిజమైన లబ్దిదారులకు మొండి చెయ్యి చూపుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే ప్రభుత్వ పథకాలపై ఎంక్వయిరీ చేసి, నిజమైన లబ్దిదారునికి అందజేస్తామని తెలిపారు.పాత కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఐటీ హబ్ నుంచి ఈవీఎం ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌కు వత్తాసు పలుకుతున్న అధికారులపై ఈసీకి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.మంత్రి జగదీశ్ రెడ్డిని ఫామ్ హౌస్ కు పరిమితం చేస్తామని, మంత్రి పూర్తిస్థాయిలో విశ్రాంతి తీసుకోవాలని ఎద్దేవా చేశారు. గ్రామాలలోకి ఓట్ల కోసం బిఆర్ఎస్ నాయకులు వస్తే తరిమికొట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు తెలంగాణ ఉద్యమకారులకు ఆయన పిలుపునిచ్చారు.ఒకే రోజు 19 కుల సంఘాలకు హడావుడిగా శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. నేడు ఎలక్షన్ లు సమీపిస్తున్న వేళ కుల సంఘాల భవనాలకు శంకుస్థాపన చేయడం మంత్రి ఓటమి భయానికి పరాకాష్ట అని అన్నారు.సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికిచ్చినా గెలుపునకు సహకరిస్తామని తెలిపారు.

# ఎన్నికల నియమావళిపై అవగాహన ఉండాలి

- **ఎస్పీ అపూర్వరావు**
- **మద్యం, డబ్బు అక్రమ రవాణాపై పటిష్ట నిఘా**

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**




తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పని చేయాలని, ఎన్నికల నియమావళిపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ కే.అపూర్వరావు అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల సంఘం పరిధిలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలన్నారు. సమస్యాత్మక గ్రామాలపై నిరంతర పర్యవేక్షణ చేయాన్నారు. ఎన్నికల నియమాలని అమలు చేస్తూ ప్రజలు స్వేచ్ఛాయిత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం పటిష్టమైన పోలీసు భద్రతను కల్పించడం పోలీసుల ముఖ్య విధి అని తెలిపారు. ఇందుకోసం సిబ్బంది గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక ప్రకారం పని చేయాలని అక్రమ రవాణాను నిరోధించటం కోసం పటిష్టంగా నిఘా పెడ్తూ ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల పరిస్థితులు పోలీసు అదుపులో ఉంటాయని చెప్పారు. ప్రజా వ్యవస్థకు, సమాజానికి భంగం కలిగించే వ్యవస్థీకృతమైన కార్యకలాపాలను పకడ్బందీగా నిరోధించాలని, అలాంటి చర్యలు జరగకుండా చూడాలని కోరారు. సరిహద్దు ప్రాంతాల నుండి జిల్లాలోకి ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ఎప్పటికప్పుడు నిఘా బలోపేతం చేస్తూ పనిచేయాలని కోరారు. అక్రమ మద్యం, రశీదులు లేనటువంటి విలువైన ఆభరణాలు, డబ్బు ఎట్టి పరిస్థితుల్లో అక్రమ రవాణా జరగడానికి వీలు లేదన్నారు. జిల్లాలో వాహన తనిఖీలను పకడ్బందీగా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కే.హనుమంత రావు, ఎస్బీడీఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్, నల్లగొండ డిఎస్పీలు శ్రీధర్‌రెడ్డి, గిరిబాబు, వెంకటగిరి, డీసీఆర్బీ డిఎస్పీ లక్ష్మి నారాయణ, డీటీసీ డిఎస్పీ విఠల్ రెడ్డి, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపులో విద్యార్థి విభాగం పాత్ర కీలకం



- **వేముల వీరేశం**

**నవతెలంగాణ-నకిరేకల్**

నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపులో ఎన్ఎస్‌యూఐ విద్యార్థి విభాగం పాత్ర కీలకమైనదని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం నకిరేకల్ పట్టణంలో ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులతో వేముల వీరేశం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో విద్యార్థి విభాగం నాయకులు అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని కోరారు. అనంతరం ఎన్ఎస్ యుఐ నాయకులు వేముల వీరేశంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్‌యాదవ్, నార్కట్‌పల్లి మండల అధ్యక్షుడు శ్రీపతి గణేశ్, నకిరేకల్ మండల అధ్యక్షుడు తస్లీరు శ్రావణ్, టౌన్ ప్రెసిడెంట్ రాచకొండ భరత్ గౌడ్, సురేష్, సాయి, ఉదయ్ పాల్గొన్నారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- **కుందూరు జైవీర్‌రెడ్డి**

**నవతెలంగాణ-నిడమనూరు**



కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజలు విసిగెత్తి ఉన్నారని ప్రత్యామ్నాయంగా ప్రజలు కాంగ్రెస్ ను కోరుకుంటు న్నారని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆపార్టీ రాష్ట నాయకు లు కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. బుదవారం మండల పరిధిలోని ముప్పారం గ్రామానికీ చెందిన మునగ చిన్న లింగయ్యయాదవ్, ఓర్సు లింగయ్యలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నీ వర్గాల ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటిల పథకాన్ని అమలు చేసి నిరుపేదలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంకతీ సత్యం, మాజీ ఎంపీపీ అంకతి వేంకట రమణ, జిల్లా నాయకులు ఉన్నం చిన వీరయ్య, నర్సింగ్, విజయ్‌కుమార్, కోట్ల సైదయ్య, మైశయ్య తదితులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి



**భూదాన్ పోచంపల్లి** :పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేసినప్పుడే భువనగిరి ఖిల్లా పై గులాబీ జెండా ఎగురవేస్తామని భువనగిరి శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి అన్నారు బుధవారం పురపాలక కేంద్రం బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు పోచంపల్లి బీబీనగర్ డబుల్ రోడ్డు పెద్ద రావులపల్లి బట్టుగూడం మూసి నదిపై బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టి రవాణా సదుపాయాలను మెరుగుపరచమన్నారు కృష్ణ వాటర్ బీటి రోడ్లు గ్రామాలలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సీట్ లైట్లు మౌలిక వసతులు కల్పించి అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు సదుపాయాలు కల్పించామన్నారు ఈ ప్రాంతానికి ఎక్కువ నిధులు కేటాయించి అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు మున్సిపల్ పట్టణానికి అధిక నిధులు కేటాయించి మున్సిపల్ పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదమధ్యతరగతి ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతో మేలు చేసిన ప్రభుత్వానికి మరొకసారి ఓటు వేసి గెలిపించాలని కోరారు పేదలు ఆడపిల్ల పెళ్లి చేయాలంటే ఎంతో ఇబ్బందులు పడేవారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రైతులకు రైతుబంధు రైతు బీమా వికలాంగుల పెన్షన్లు వృద్ధాప్య పెన్షన్లు అన్ని వర్గాల వారికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుంది కేసీఆర్ కళ్యాణ పథకం ద్వారా పేదలకు ఎంతో మేలు చేశారు అన్నారు గ్రామాలలోని ప్రజలకు టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియపరచి ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేశం జెడ్పిటిసి కోటపుష్పలత మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి వైస్ చైర్మన్ లింగస్వామి మండల పార్టీ అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.